


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

08 శనివారం ఆగస్టు 2026 పేజీలు: 3


# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం

- **కష్టజీవుల హక్కులకోసం పోరాడిన ప్రజానాయకుడు రాసాల వెంకటేశం**
- **సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**





**భువనగిరి-- ఆగస్టు 7 (సత్య నిష్ఠ )**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సమావేశంలో కొనసాగుతున్న దోపిడి పోవాలని ఎర్రజెండా రాజ్యం రావాలని, ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన అమరజీవి కామ్రేడ్ రాసాల వెంకటేష్ గారి ఆశయ సాధనలో కామ్రేడ్స్ అందరూ కృషి చేయాలని కోరారు. గురువారం రాత్రి భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కామ్రేడ్ రాసాల వెంకటేశం ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రామంలో నిర్మించిన స్మారక స్థూపాన్ని సీపీఎం కేంద్రకమిటీ సభ్యులు ఎస్. వీరయ్య, జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ , కుటుంబ సభ్యులకు కలిసి జాన్ వెస్లీ ఆవిష్కరించిన అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నాయకత్వం వహించిన పరిపాలన కొనసాగిస్తున్న నరేంద్రమోడీ ఒక నియంతలాగా, నేనే రాజు నేనే మంత్రి అన్నట్టుగా ఉన్నారని విమర్శించారు. నీట్ పరీక్షలో జరిగిన తప్పులపైన చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తున్న విద్యార్థులు, యువకులపైన నిర్బంధం కొనసాగిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ అనిచివేతకు గురి చేస్తూ విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందుల గురి చేస్తున్నారని విమర్శించారు. బిజెపి అనుసరిస్తున్న కార్పొరేట్ శక్తుల అకూల విధానాలకు వ్యతిరేకం , లేబర్ కోడ్లను, విబీజి గ్రామ్ జి చట్టాన్ని రద్దుచేయాలని, విద్యుత్ , విత్తన, జాతీయ ఆహార భద్రత చట్టాల సవరణలను విరమించుకోవాలని డిమాండ్ల సాధన కోసం ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చా. రాష్ట్రంలో ఆర్ గ్యారంటీల పేరుతో అధికారంలో వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రోజురోజుకు విద్య, వైద్యం వ్యాపారంగా మారుస్తూ పేదలను విద్య , వైద్యానికి దూరం చేస్తున్నారు విమర్శించారు. ఎందుకు ఉచిత విద్య, వైద్యం ఇవ్వడం లేదో సమాధానం చెప్పాల్సిన డిమాండ్ చేశారు. ఇంకా పేదలు ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారు ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. సీపీఎం కేంద్ర సభ్యులు ఎస్. వీరయ్య మాట్లాడుతూ ఇక్కడికి వచ్చినటువంటి అశేషమైన జనాన్ని చూస్తుంటే రాసాలం వెంకటేశం ప్రజల కోసం ఏ స్థాయిలో పనిచేసిన అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందనే అన్నారు. ప్రపంచంలో ఎర్రజెండా నాయకత్వంలో పరిపాలన కొనసాగిస్తున్న అనేక చిన్న దేశాలు, ప్రపంచంలో అతిపెద్ద దేశంలో కూడా ప్రజలకు అన్ని రకాలైన సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధి, ఉండడానికి ఇల్లు, దున్నుకొని జీవించడానికి భూమి, కనీస సౌకర్యాలు కూడా పెద్ద ఎత్తున ఆ దేశంలో ప్రభుత్వ రంగంలో అందిస్తున్నారని తెలిపారు. కానీ ప్రపంచంలో రెండో దేశం ఉన్న మనదేశంలో దోపిడి తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని కార్పొరేట్ శక్తులకు అనుకూలం తప్ప పేదల సంక్షేమం మాత్రం ఈ ప్రభుత్వాలకు పాలకులకు పట్టడం లేదని విమర్శించారు. ఈ సమాజంలో కొనసాగుతున్న దోపిడి పోవాలన్న, హక్కులు పరిష్కారం కావాలన్నా ఎర్రజెండాతోనే సాధ్యమవుతుందని ప్రజలందరూ కూడా రానున్న కాలంలో ఎర్రజెండాను ఆదరించాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటేశం బస్వాపురం ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన రైతుల పక్షాన, ముంపుకు గురైన వివిధ గ్రామాల ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాడాడని తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, గిట్టుబాటు ధర కోసం, మార్కెట్ సౌకర్యం కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు. గ్రామ సర్పంచిగా రామా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని తెలియజేశారు. వారి స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, వెంకటేష్ కుమారుడు శ్రీకాంత్ పాల్గొని మాట్లాడగా ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్ అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కుటుంబ సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్ రాసాల నిర్మల, శ్రీశైలం, గ్రామ సర్పంచ్ బిక్షపతి, గడ్డం వెంకటేష్ , మాయ కృష్ణ , అన్నంపట్ల కృష్ణ, మధ్యపురం బాల్ నరసింహ, బాబు, చంద్రయ్య, విష్ణు, దేవేందర్, కృష్ణ, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాటి " వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట " చరిత్రను పల్లె సుద్దులను, కళారూపాలను ప్రదర్శించినారు.

## శాసనసభ ఆవరణలోని ఘనంగా ఆశాడ మాసం బోనాల పండుగ



**హైదరాబాద్-- ఆగస్టు 7 (సత్య నిష్ఠ)**

లెజిస్లేటివ్ సెక్రటేరియట్ ఉద్యోగుల ఆద్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ గారు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు మరియు కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ వి. నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి, లెజిస్లేటివ్ అధికారులు, సిబ్బంది. ముందుగా లెజిస్లేటివ్ ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాలు, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న ప్రముఖులకు ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ శాంతులతో జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని చైర్మన్ , స్పీకర్ ఆకాంక్షించారు.



# 12వ డివిజన్‌కు అధికంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

- **తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక జిల్లా అధ్యక్షులు కిన్నెర శ్రీనివాస్**

**నల్లగొండ-ఆగస్టు 7 (సత్య నిష్ట)**

నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో 12వ డివిజన్ కి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో 12వ డివిజన్ పాతబస్తీ కి ఎక్కువ ఇళ్లను మంజూరు చేయాలి అని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక జిల్లా అధ్యక్షుడు కిన్నెర శ్రీనివాస్ కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇండ్ల పంపిణీలో ఎక్కువ ఎస్సి మైనార్టీ ప్రజలు నల్లగొండ పట్టణంలోని 12వ డివిజన్లో నివసిస్తూ ఉన్నారు ప్రభుత్వం యొక్క ప్రధానమైన లక్ష్యం అయిన ఎక్కువ పేదవాళ్లకు గృహ వసతి కల్పించే ఆశయం తీరుతుంది ఇండ్ల పంపిణీ ద్వారా ఎవరైతే పేద మధ్యతరగతి ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఉంటుంది అని తెలిపారు.



## డాక్టర్ ముత్తు దాతృత్వం అభినందనీయం

- సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**కోదాడ-ఆగస్టు 7 (సత్యనిష్ట),**నేటి సమాజంలో దాతల దాతృత్వం అభినంద నీయమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రం లోని శ్రీ కొల్లు పాపయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు,కే, శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. నడిగూడెం యస్ఐ తేజస్వినితో కలిసి విద్యార్థులకు స్కూల్ డైరీలను పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ చిలుకూరు మండలం కట్ట కొమ్ము గూడెం గ్రామానికి చెందిన డాక్టర్ వేముల ముత్తు, మిజోరాం సెంట్రల్ యూనివర్సిటీ లో ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ లో ప్రొఫెసర్ గా పని చేస్తూ విద్యా ఆవశ్యకత ను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్స హించేందుకు దాతృత్వంతో ముందుకు వచ్చి స్కూల్ డైరీలను అందజేయటం విద్య పట్ల అతనికున్న మక్కువను తెలియ జేస్తుందన్నారు. విద్యార్థులు దాతల చేసిన సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని దాతల ఆకాంక్షలను నెర వేర్చుటకు అంకిత భావంతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను కోరారు. పాఠశాల విద్యార్థులకు స్కూల్ డైరీ లను అందించిన ప్రొఫెసర్ డాక్టర్ ముత్తుకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, షేక్ మీరాజుద్దీన్, ఎండి మౌలానా, కే అశోక్ గౌడ్, బి, వెంకటేశ్వర్లు, జుట్టుకొండ నవీన్, వేపూరి పర్వతాలు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నల్ల రిబ్బన్‌లతో ఉపాధ్యాయ విద్యారంగా సమస్యల పై నిరసన




మర్రిగూడ-సత్యనిష్ఠ

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు సాధనకు, పెండింగ్ లో ఉన్న ఆరు డి .ఎ లను ఉ 2023 లో ఇవ్వాల్సిన పి ఆర్ సి రిపోర్టును తెప్పించుకొని వెంటనే ఫిట్మెంట్ ప్రకటించి అమలు చేయాలని, సి పి ఎస్ రద్దు ఒపీస్ పునరుద్ధరణ, అన్ని రకాల సప్లమెంటరీ బిల్లులు విడుదల చేయాలని ఉపాధ్యాయులు పాఠశాలలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పిఆర్సి ప్రకటించకపోతే, పెండింగ్ డి ఎ లు విడుదల చేయకపోతే, ఆగస్టు నెల చివరి నాటికి పి అర్ సి రిపోర్ట్ తెప్పించుకొని వెంటనే ఉపాధ్యాయ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేవరకు ఉద్యమాలు కొనసాగిస్తామని ఎంపీపీస్ ఉ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామెర భీమానపల్లి మరియు ఖుదాబాక్షపల్లి పాఠశాల ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆగస్టు 10న జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- బెల్లంకొండ సత్యనారాయణ

సిపిఎం మండల కార్యదర్శి




**కోదాడ - ఆగస్టు 7 (సత్యనిష్ట),** నడిగూడెం మండల కేంద్రం, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిల భారత కిసాన్ సభ, సిఐటియు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు మేరకు ఆగస్టు 10న కోదాడలో నిర్వహించనున్న దేశవ్యాప్త జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ పిలుపు ఇచ్చారు. ఈరోజు శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ విదేశీ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల వల్ల దేశంలోని వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోయి రైతులు దివాలా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పండించిన పంటకు మద్దతు ధరలు ఇవ్వాలని రుణ విమోచన చట్టం చేయాలని విద్యుత్ సవరణ బిల్లును నూతన విత్తన చట్టాలను ఉప సంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి బడ్జెట్ తగ్గించే కుట్రలను తిప్పి కొట్టాలని జైలు బరో కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు, మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్కే లతీఫ్ బాబు అధ్యక్ష వహించగా మండల కమిటీ సభ్యులు, నడిగూడెం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బీరవెల్లి సుధాకర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు రైతు సంఘం నాయకులు ఎస్కే మస్తాన్, యువజన సంఘం మండల వైస్ ప్రెసిడెంట్ కరివిరాల గ్రామ శాఖ కార్యదర్శి కేశ గాని భద్రయ్య , వేణుగోపాలపురం గ్రామ శాఖ కార్యదర్శి సంపత్ పిచ్చయ్య, సిపిఎం పార్టీ మండల స్థాయి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల సాగు భూములపై నాన్-ట్రైబల్స్ దౌర్జన్యాలు అరికట్టాలి

- సాగులో ఉన్న ఆదివాసీల పేరుతోనే రీ-సర్వే చేసి హక్కులు కల్పించాలి:ఆదివాసీ సంక్షేమ పరిషత్
- ఆదివాసీ భూములను ఆక్రమిస్తున్న నాన్-ట్రైబల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- క్షేత్రస్థాయిలో బాధితులతో కలిసి వివాదాస్పద భూములను పరిశీలించిన డివిజన్ కోఆర్డినేటర్ పీఠ ప్రసాద్



విఆర్ పురం-సత్యనిష్ఠ

పోలవరం జిల్లా అడ్డతీగల మండలం, బొడ్లంక పంచాయతీ పరిధిలోని అచియ్యపేట గ్రామంలో ఆదివాసీలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములపై నాన్-ట్రైబల్స్ సాగిస్తున్న దౌర్జన్యాలు, బెదిరింపులను తక్షణమే అరికట్టాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ తీవ్రంగా డిమాండ్ చేసింది.

శుక్రవారం రోజున ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీఠ ప్రసాద్ క్షేత్రస్థాయికి వెళ్లి అచియ్యపేటలోని వివాదాస్పద సాగు భూములు మరియు జీడి తోటలను బాధితులతో కలిసి నేరుగా పరిశీలించారు. బాధితుల ఆవేదనను ఆలకించి వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పీఠ ప్రసాద్ మాట్లాడుతూ... అచియ్యపేట పరిధిలో సుమారు 40 నుండి 50 ఆదివాసీ కుటుంబాలు గత 60-70 ఏళ్లుగా దాదాపు 160 ఎకరాల భూమిలో జీడి తోటలు పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్మించిన కాలనీల్లో నివాసముంటున్న ఈ ఆదివాసీలను, విజయవాడ/పశ్చిమ గోదావరి ప్రాంతానికి చెందిన వనం శ్రీధర్ అనే నాన్-ట్రైబల్ వ్యక్తి ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరించడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ రీ-సర్వే నెపంతో ఆదివాసీల భూములను ఆక్రమించేందుకు పెద్ద ఎత్తున కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఏళ్లుగా సాగు భూములను నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీల పేరుతోనే తక్షణమే రీ-సర్వే నిర్వహించి, సాగు చేస్తున్న ఆదివాసీలకే భూములపై పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే ఏజెన్సీ చట్టం ఎల్టీఆర్ 1/70 ఎల్ టి ఆర్ 1/70)ని తీవ్రంగా ఉల్లంఘిస్తూ, ఆదివాసీలను భయాందోళనలకు గురిచేస్తున్న నాన్-ట్రైబల్ వనం శ్రీధర్‌పై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. 1/70 చట్టం అమలులో ఉన్న ప్రాంతంలో ఒక నాన్-ట్రైబల్‌కు నిబంధనలకు విరుద్ధంగా 4 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఎలా మంజూరు చేశారో సమాధానం చెప్పాలని, ఈ అక్రమం వెనుక ఉన్న అధికారుల పాత్రపై ఉన్నత స్థాయి విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తీవ్ర భయాందోళనల మధ్య కాలం వెళ్లదీస్తున్న వోమని రాంబాబు, గొర్లే కాంతం, చిట్టోజి సత్యవతి, కంద వీరబాబు, కన్నేటి లక్ష్మి, చెల్లాయమ్మ, పార్వతి తదితర ఆదివాసీ కుటుంబాలకు, వారి ఇళ్లకు, సాగు భూములకు ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పించకపోతే పోలవరం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆదివాసీలనందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ హెచ్చరించింది. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక ఆదివాసీ బాధితులు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రతినిధులు, గ్రామానికి చెందిన ఆదివాసీ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం

- **పోటీలను ప్రారంభించిన జడ్జిలు, కె, సురేష్ జడ్జి ఉమర్**





**కోదాడ-ఆగస్టు 7 (సత్యనిష్ట),** స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లను పురస్కరించు కొని కోదాడ కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో శుక్రవారం ఏర్పాటు చేసిన క్రీడా పోటీ లను సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం పని భారంతో శారీరక, మానసిక అలసటకు గురయ్యే న్యాయ మూర్తులు, న్యాయ వాదులు, కోర్టు సిబ్బందికి క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని తెలిపారు. రోజు వారీ జీవితంలో కనీసం ఒక గంట పాటు వ్యాయామం లేదా ఏదైనా ఒక క్రీడలో పాల్గొనడం అలవాటు చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, జనరల్ సెక్రటరీ రామిశెట్టి రామకృష్ణ, జాని పాషా, కోడూరు వెంకటేశ్వర్లు, వెంకటాచలం, గాలి శ్రీనివాస్ నాయుడు, సీతారామరాజు, రంజాన్ పాషా, బొడ్డుపల్లి శ్రీనివాస్, పెద్దబ్బాయి, సీనియర్ న్యాయ వాదులు వై. సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, సాధు శరత్ బాబు, సిలివేరు వెంకటేశ్వర్లు, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, బి. గోవర్ధన్, ఈదుల కృష్ణయ్య, నర్సయ్య పలువురు సీనియర్, జూనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ-స్ఫూర్తిదాత మందకృష్ణ మాదిగ

- **ఎంఆర్‌పీఎస్-ఎంఎస్పీ నాయకులు**





**సూర్యాపేట (సత్యనిష్ఠ జిల్లా ప్రతినిధి గౌస్)**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మానవ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన మహానేత, ఆరోగ్యశ్రీ పథకానికి స్ఫూర్తిదాత అయిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగని ఎంఆర్‌పీఎస్--ఎంఎస్పీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం వద్ద ఆరోగ్యశ్రీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ముస్లిం మహిళ తన కుమార్తె గుండె జబ్బుతో బాధపడుతూ వైద్యానికి లక్షల రూపాయలు అవసరమవుతున్నాయని పద్మశ్రీ మందకృష్ణ మాదిగని ఆశ్రయించిందని తెలిపారు. ఆమె బాధను తెలుసుకున్న మందకృష్ణ మాదిగ గారు ఆనాటి ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖరరెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, పేదలకు ఉచిత వైద్యం అందించాలంటూ నిరంతర పోరాటం చేశారని పేర్కొన్నారు. 2004లో వేలాది గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నపిల్లలతో హైదరాబాద్‌లో చేపట్టిన ఉద్యమ ఫలితంగానే ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. ఈ విషయాన్ని ఆనాటి ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖరరెడ్డి అసెంబ్లీలో కూడా ప్రస్తావించారని గుర్తుచేశారు. ఎంఆర్‌పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల రిజర్వేషన్‌ల కోసమే కాకుండా సమాజంలోని పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కూడా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయించడం, తెల్ల రేషన్ కార్డు దారులకు రేషన్ కోటా పెంపు, మహిళలపై అత్యాచారాల నిరోధానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు వంటి అంశాల్లో కూడా ఎంఆర్‌పీఎస్ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఎక్కడ పేదలకు అన్యాయం జరిగినా ఎంఆర్‌పీఎస్ వారి పక్షాన నిలబడి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ లాయర్ల ఫెడరేషన్ (ఎంఎల్ఎఫ్) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది డప్పు మల్లయ్య మాదిగ, ఎంఎల్ఎఫ్ జిల్లా ఎంఆర్‌పీఎస్ ఎంఎస్పీ నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ, సామాజికకార్యకర్త,పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ యాతాకుల సునీల్, ఎంఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మీసాల శ్రీనివాస్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) రాష్ట్ర నాయకుడు బరిపేట ప్రభాకర్ మాదిగ, మేడి కృష్ణ మాదిగ, చిప్పలపల్లి అరుణ్ కుమార్ మాదిగ, మిద్దె నాగయ్య మాదిగ, చెరుకుపల్లి సతీష్ మాదిగ, చెరుకుపల్లి కిరణ్ కుమార్, కొండేటి గోపి మాదిగ, మొండికత్తి గోపీచంద్ మాదిగ, మొండికత్తి మనోజ్ కుమార్ మాదిగ, చెప్పులు కుట్టే సంఘం జిల్లా నాయకుడు బచ్చలకూరి సైదులు మాదిగ, గడ్డం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరులో జరిగిన జాతీయ ఓబీసీ 11వ మహాసభలో పాల్గొన్న బీసీ నాయకులు

- **కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేయాలి**
- **చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**






**బెంగళూరు- ఆగస్టు 7 (సత్యనిష్ట)**

మండల్ కమిషన్ సిఫార్సుల అమలు తేదీని ప్రకటించిన రోజైన ఆగస్టు 7న దేశంలోని ప్రతి రాష్ట్రంలో జాతీయ ఓబీసీ మహాసభలు నిర్వహించాలని నిర్ణయించి,గత పది మహాసభలు దేశంలోని ఏపీ నుండి యూపీ వరకు నిర్వహించుకుంటూ వచ్చామని ఈ సంవత్సరం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో నిర్వహిస్తున్నామని జాజుల లింగం గౌడ్ తెలిపారు వారు తెలిపారు.బెంగళూరు యూనివర్సిటీ లోని జ్ఞనజ్యోతి ఆడిటోరియం లో జరిగిన జాతీయ ఓబీసీ 11వ మహాసభలో బీసీ నాయకులు పాల్గొని విజయవంతం చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతి జనగణనలో ఎస్సీ ఎస్టీ ల జనాభాను లెక్కిస్తున్నారు కానీ బీసీలను లెక్కిస్తానికి మాత్రం కేంద్ర ప్రభుత్వానికి మనసు ఒప్పడం లేదన్నారు.బీసీ కులగణన చేయాలనీ చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ ఈ సందర్భంగా లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య బుజ్జ కృష్ణ పానుగంటి విజయ్ బంటు కవిత మల్లికార్జున యాదవ్ మధు యాదవ్ నిద్ర సంపత్ నాయుడు నక్క నాగరాజు అనంతుల సాయి నందగోపాల్ తుపాకుల తుఖారాం , తదితరులు పాల్గొన్నారు.

# మనం పేపర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సయ్యద్‌ను సన్మానించిన ఎడిటర్ రమేష్



**నల్లగొండ-- ఆగస్టు 7( మనం న్యూస్ )**

హైదరాబాద్‌లో శుక్రవారం మనం పేపర్ నల్గొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎం.డి. సయ్యద్ ని విధి నిర్వహణలో చూపుతున్న నిబద్ధత, వార్తల సేకరణలో ప్రతిభ, సంస్థ అభివృద్ధికి అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మనం పేపర్ ఎడిటర్ రమేష్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావంతో పనిచేస్తూ పత్రికకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో మనం పేపర్ నెట్‌వర్క్ ఇన్‌చార్జి విజయ్ కుమార్, జ్ఞానేశ్వర్ , ఇతర ప్రతినిధులు, సిబ్బంది పాల్గొని ఎం.డి. సయ్యద్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.